
# కాబరే

ఆలపాటి లక్ష్మీనరసింహారావు

ఫ్లోరసెంటు దీపాలు పగటిని తలదన్నేలా వెలుతురును సరఫరా చేస్తున్నాయి. హాలులోని ప్రతి వస్తువు వెన్నెల పూత పూసుకొని వెలిగిపోతోంది. ఎనౌన్సుమెంటు కూడా పూర్తయింది.

బారెడు కర్రను చేతితో పట్టుకొని బ్యాండు మాష్టరు డాన్సు చేయటానికి సిద్ధమయ్యాడు. అతడి అనుయాయులంతా రకరకాల వాయిద్యాలను ముందేసుకొని వాయించటానికి తయారయ్యారు. కాశ్మీరు శాలువా కప్పుకున్న ఆపిల్ పండులా నర్తకి లేచి నిలబడింది. కుర్చీల్లో నిండుగా యిరుక్కున్న పెద్దమనుషులు ముద్దబంతి పూవులా ధగధగ మెరిసిపోతోన్న మైనపు బొమ్మని చూడటానికి రెండు కళ్ళు చాలవనుకున్నారు కాబోలు ఒళ్ళంతా కళ్ళు చేసుకొని రెప్పలార్పకుండా గుడ్లు మిటకరించసాగారు.



క్షుద్రుడికి నూలుపోగు లేకుండా నృత్యం చేసే కాబరే నర్తకికి సారూప్యం వుందా? వుంటే ఎందులో?

షోగ్గా బత్తాయి పండు తొలొలిచినట్లు కాబరే నర్తకి తన ఒంటిమీది గుడ్డలను ఒకటొకటిగా సుతారంగా ఒలిచేసుకుంది. ఇక మిగిలింది మొల నంటిపెట్టుకొని పిరుదులని కప్పుతూ రవ్వంత కిందికి జారిన రోజ్ కలర్ సిల్కు గాగరా. దానిని కూడా ఉంచుకోవడం సభ్యత కాదనుకుందో యేమో! సుతిమెత్తని పొడుగు వ్రేళ్ళతో "ప్రెస్ బటన్స్"ను గుంజేసి గాలిలోకి ఎగరేసింది. అందరి కళ్ళు రెపరెపలాడి పాతిక రూపాయల దివ్య సౌందర్యాన్ని సూది చూపులతో గుచ్చేశాయి. రెండు వైపులా నొక్కుకపోతో వంకలు తిరిగిన నడుంకి రెండు చేతులానించి "రాణిని నేనే నోయి!" అన్నట్లు ఠీవిగా నిలుచుంది.

మిగలపండిన టొమేటో పండు. రేకలు విచ్చుకున్న గులాబీ పువ్వు. పర్మనెంటుగా నిలిచిపోయిన మెరుపు తీగ. కవ్విస్తూ మిసమిసలాడే యౌవనం - అందరినీ కలయజూసి చేతులెత్తి వొళ్ళు విరుచుకుంటూ ఎలాస్టిక్ బెల్టులా సాగింది. దానిని చూసి అందరి గుండెలు క్షణంసేపు విలవిలలాడాయి.

"ఈ...." అంటూ అంతంలేని రాగాన్ని మొదలుపెట్టి కాలునుంచి తలదాకా అవయవాలన్నిటిని వొణికిస్తూ డాన్సు మొదలుపెట్టింది. ఉజ్వలంగా ఉవ్వెత్తుగా సముద్రపు హోరులా అన్ని వాయిద్యాలు ఒక్కసారిగా తారస్థాయిలో రాగాన్ని లంకించుకున్నాయి. బ్యాండు మాస్టరు నర్తకికంటే ఎక్కువగా ఊగిపోతున్నాడు. అయినా పాపం అతగాడిని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.

తిండి మొదలయింది. తాగుడు మొదలయింది. ఊగుడు మొదలయింది నర్తకి బరిబాతగా, దిసమొలతో, సున్నగా మెత్తగా చిలకలా, ఎర్రగానోరుతెరచిరాగంతీస్తూబల్లబల్లకూ నిలబడి, ఆనుకొని, పడుకొని, లాలించి, కవ్వించి, బెల్లించి బంతిలా దొర్లుకుపోతోంది.

నర్తకి జబ్బలు గుత్తంగా ఉన్నాయి. పిక్కలు పుష్టిగా ఉన్నాయి. నడుం వాటంగాఉంది. ఒళ్ళు మెత్తగా ఉంది. బుగ్గలు లావుగా ఉన్నాయి. కండ్లు చిలిపిగా ఉన్నాయి. పండ్లు తెల్లగా ఉన్నాయి. గుండెలు నిండుగా ఉన్నాయి. చేతులు బంధాలుగా ఉన్నాయి. మనిషిలోని వయసు పిట పిట లాడుతూ సాగుతోంది. ఊగుతోంది, ఊరిస్తోంది, వెల్లకిలా పడుకుంటోంది. సన్నగా సాగినవ్రేళ్ళ చివరి ఎర్రగోళ్ళతో తాకుతూ మనిషి మనిషినీ మనసు మనసునూ అతలా కుతలం చేసి పారేస్తోంది.

సన్నగా లీలగా సాగిన క్లారనెట్ సంగీతం గుండెల్ని గాలంవేసి క్రింద నుంచి పైకి చివుక్కున లాగేస్తూంది. ట్రంపెట్లు హృదయాలు పగిలిపోయేటట్లు దబదబ చరుస్తోన్నాయి. లీటర్లకొద్ది నెత్తురు ధమనుల్లో సిరల్లో జలపాతాలు రేపుతూ ఉరుకులు, పరుగులు తీస్తోంది.


"ఆమ్లెట్లు."

"చికెలెట్లు."

"విస్కీ సీసాలు- కార్కు- తుస్సు-బుస్సు."

"మటన్ బిరియానీ."




"కోకాకోలా."
"బీర్."
"రమ్."
"వోడ్కా."
"కాఫీ."
"టీ."
"బాయిల్డ్ ఎగ్స్."
"చిప్స్."
"కైమా ఉండలు."
"వేరుసెనగ పప్పులు."

గౌణగౌణ- ఠణగౌణ- సర్వర్ల గర గర- దుస్తుల బరుకు బరకు. ప్లేట్ల చప్పుడు టంగు టంగు, టింగు టింగు టటాంగు టాంగు టాంగు....

"యమగా వుంది గురో! ఎన్ని కిలోల మాంసం ఉందంటావ్?"

"నా జాతి పిల్లి పిల్లా- నా బొచ్చుకుక్క-పిల్లా- లలలాలలలాలలాలలా...."

"రాగం- రోగం- భోగం- రొచ్చు-చీ! నాన్సెన్స్! రైమ్ కుదర్లేదు."

"పాతిక పాతిక మరో పాతికైనా పర్లేదు టిక్కెట్టెంత పాతికేనా?"

"బట్ట లిప్పితే మనాడోల్లు కూడా ఇంతే ఉంటారా అని ఆలోచిస్తున్నా!"

"సీ యధవాలోసిన మనోల్లు బట్ట లిప్పర్రా ఇప్పర్రోజున ఇంటో ఉండర్రా! పీనిగా-నిగా-గా."

పూటుగా తాగినవాళ్ళు నర్తకిని వాడేసుకోవాలని, దాని గుండ్రని భుజాలు పట్టుకొని ప్రేళ్ళాడాలని, మెరిసే దాని ఎదురు రొమ్మును ముద్దెట్టుకోవాలని లేచి. తూలి, నడవలేక తప్పటడుగులు వేస్తూ కూలి పోయి నేలని చేతులారా కావిలించుకుంటు న్నారు.

రోజూ జరిగే భాగవతాన్ని ఆటవిడుపు లేకుండా తిలకించే భాగవతోత్తముల ఒంటిమీద చీమలు కూడా పాకటంలేదు.

తాగుడు తాగుడు గ్లాసులకొద్ది తాగుడు. ఆవేశాన్ని, కావేషాన్ని. కష్టాలను, కన్నీళ్ళను మరవడనికి తాగుడు. పీత్వా పీత్వా పునః పీత్వా....

పెద్ద మనుషులు! తాగుడులో పీకుడులో తిండిలో, పలుకుబడిలో డబ్బులో, బుర్రలో, బొర్రలో కళ్ళు చికిలించి మన దగ్గర ఆకర్షణ ఉంది. అదే వస్తుంది దగ్గరకి, యిప్పటికో, యింకా పేపటికో అనుకుంటూ పెగ్గుమీద పెగ్గు దిట్టంగా కొట్టేస్తున్నారు.

సన్నాయి నొక్కులు, ముక్కు విరుపులు, మూతి విరుపులు, సోడాకీచు, కార్క్ల తుస్సు, తేపులు, దగ్గులు, తుమ్ములు, లల్లాయి పదాలు, నాలిక మడతలు, కాబరే దాని స్పాంజి కులుకుడు, లోకం-లోకం అధోలోకం, సొరగలోకం మధ్యన ఊగులాట తియ్యని మత్తు, మత్తులో మత్తు, ఎలక్ట్రిక్ షాక్ తిమ్మిరి అన్నీ కలిసి అతలాకుతలంచేసి నరాల్ని జివ్వున తోడేస్తున్నాయి.

"ఒశేయ్! ఒశేయ్! ప్రెభుత్వ షారా దుకాణం- గ్రాండీ బ్రాండీ సాపు. ఇంకో గళాసు పట్రాబే!"

"ఆమ్లేట్ వద్దురా యదివ నాయాలా! విస్కీరా- సోడారా- పట్రా సన్నాసీ!"

"ఒరు ఒరుసోడా- ప్రోడా ఫ్రేరా ప్రేబ్రాసీ!"

"నువ్వు సెప్రాసెప్- విండ్రాగ్రాండీ గొప్దా! పక్రుదీనామ్మద్ గ్రాపోడా! సెప్పెహె- షెప్."

శ్రుతిమించి రాగాన పడుతోంది. కాబరే నర్తకి నడుంని పట్టుకొని రెండు చేతులతో పైకి ఎత్తేసి మోకాళ్ళమీద నిలబెట్టుకున్నాడో అదృష్టవంతుడు. నర్తకి పేష్టులా జారిపోతూ తన అందాన్నంతా వాడి చేతుల్లో పోసి తూకం వేయమంటోంది. ఆమెకు ఎడాపెడా నిలుచుని వాళ్ల మరిచి తలకాయలు విసురుతూ కొమ్ములు తిరిగిన వాయిద్యాలని ఊది, ఊదరగొట్టేస్తున్నారిద్దరు.

కుర్చీలలో యిరుక్కున్నవాళ్ళు కూడా సంగీత కళలో ప్రవేశం ఉన్న వాళ్ళలాగే కనిపించారు. నర్తకి శరీరం ఎన్నివంకలు

రు. 5000-00 విలువగల బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 74 మొదటి బహుమతి : వాచీలు. కెమెరాలు, టేపు రికార్డర్. రికార్డు మొత్తము గల నమూనా ప్లేయర్స్ రేడియో గ్రామ్‌లలో ఏదైనా ఒకటి. కన్సొలేషన బహుమతి : 4 బ్యాండ్ ఆల్ వరల్డు డీలక్సు మోడల్ ట్రాన్సిస్టర్ తగ్గింపు ధర రు. 155/-లకు. ఇతరవాటితో వేరుగా ఉన్న ప్రత్యేక సొల్యూషన్‌కు మొదటి బహుమతి. అదే సొల్యూషను కన్సొలేషన్ బహుమతి ఇవ్వబడును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది.

| | | | |
|---|---|---|---|
| 11 | 27 | 23 | 14 |
| 21 | 16 | 17 | 20 |
| 18 | 19 | 22 | 15 |
| 24 | 13 | 12 | 25 |

తెల్లకాగితముపై పదహారు ఖాళీ గడుల్ను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 12 (పన్నెండు) నుంచి 27 (ఇరవై ఏడు) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 78 (డెబ్బై ఎనిమిది) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచిన వారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. అన్ని లావాదేవీలు ఢిల్లీ కోర్టులోనే. మొట్టమొదటిగా మాకు చేరిన ఎంట్రీకి రు. 101/- నగదు స్పెషల్ బహుమతిగా ఇవ్వబడును. ముగింపు తేదీ : 30-5-77

NEW YORK TRADERS (WAJ-30) Post Box No. 9014, Delhi-110032.

తిరుగుతుందో అన్ని మెలికలు తిరగ సాగారు.

అంతా పెద్ద మనుషులు: — బోడి మీసాలు- బొద్దు మీసాలు- కోర మీసాలు- ఫ్రెంచ్‌కట్‌లు - టూత్ బ్రష్‌లు. చలిమిడి ముద్దలు- గిరజాల క్రాపులు సమ్మర్ జుట్లు- హిప్పీబొచ్చు - మా ట ప ద కొ ం డ్లు - లాల్చీలు - శ్లాకులు - తెల్ల టోపీలు - జరీ కండువాలు - యమ్మెల్యే పంచెలు- సూట్లు- సొరకాయ మొఖాలు - సోడాబుడ్డి మొఖాలు- పంపరపనసకాయ వదనాలు. ఒక్కచోట సమావేశమై నానా జాతి సమితిలా, కాస్మోపాలిటన్ సిటీలా, నానావర్ణగోత్రేభ్యః లోలా నేత్రపర్వం చేసేస్తున్నారు.

అంతా హడావిడిగా ఉంది. కా ల ం, దూరం, దేశం. వాగు, వరద - అన్నీ మారిపోతున్నాయి, మరచిపోతున్నారు. డబ్బు విచ్చలవిడిగా నీళ్ళ చెర్లాటంగా ఘల్లు ఘల్లు మంటూ చేతులు మారుతోంది. తంతు చూస్తూ ఉంటే దేశంలో పంచవర్ష ప్రణాళికలు పూర్తి ఫలితాన్ని యిచ్చినట్లే కనపడుతున్నాయి. జీవన వ్యయం మనిషిని క్రుంగదీయటంలేదని, అ ం ద రి కొంగున బంగారం ముడివేసుకొని ఉందని తెలుస్తూనే వుంది. సోషలిజం తారాజువ్వలా సాగిపోతోందని, కుల మత భావాలు వదిలిపెట్టి అందరూ ఒక్కగ్లాసులో బ్రాందీనే పుచ్చుకుంటారని అనిపిస్తూనే ఉంది. దేశం గౌరవం, పురుగుల గౌరవం స్త్రీల గౌరవం బెత్తెడు మందాన పెరిగిపోయినట్లు క ని పి స్తూ నే ఉ ం ది — వీటన్నిటికి రుజువుగా సభ్యతా సంస్కారాలు ఉట్టిపడే నవయువకులు, దేశానికి వెన్నెముకలు జాతికి జీవ గర్రలు, డాక్టర్లు, లాయర్లు, షావుకార్లు, యన్జీవోలు, గెజిటెడ్‌లు, విద్యార్థులు, నాయకులు, వినాయకులు, పూజార్లు, దేవుళ్ళు అంతా గౌరవంగా ఊగుతున్నారు.

కాబరే నర్తకి చెంగున లేడిలా గెంతింది. ఒక్కొక్కరి దగ్గరికిపోయి ముట్టుకొని, కావలించుకొని, గుసగుసలాడి, చెవులు కొరికి ముద్దు పెట్టుకొని చక్కిలిగింతలు పెట్టి గిల్లి, గోకి డబ్బులు ఒడేసుకుంటోంది.

అందరి శరీరాల నిండా పులకలు-నరాల తీపులు ఉవ్వెత్తుగా లేచాయి. మొఖాలమీద, చెంపలమీద మెరిసిపోయే "లిప్‌స్టిక్" పెదాల ముద్రల్ని తలచుకొని చేత్తో తుడుచుకోకుండానే నర్తకి దౌర్జన్యానికి నవ్వుకొని చేతికి వచ్చినన్ని నోట్లు దాని దోసిట్లోకి విలాసంగా విసిరేసి, కావిలించుకొని కరిగించి పంపేస్తున్నారు.

కైపు తలకెక్కి వీర విహారాలు చేయిస్తోంది.

తెల్లటోపీ లేచి గొంతు సవరించుకున్నది. ఉపన్యాసాలు అలవాటేమో ఎన్నికల సందర్భం కాకపోయినా "నాయనలారా!" అన్నాడు. అందరు నాయనలు వినలేదు. కొ ం ద రు విన్నారు- "దేశం షల్లగా ఉండాలి. మనం షల్లగా ఉండాలి. మనింటి దగ్గర ఆడాళ్ళు షల్లగా ఉండాలి- డేన్సు షేషే ఈ పిల్ల షల్లగా ఉండాలి. వెవసాయ విప్లవం షల్లగా ఉండాలి. ఇంద్రా గాంధీ షల్లగా ఉండాలి. జయప్రకాష్ షల్లగా ఉండాలి. ఎవరూ వెచ్చగా ఉండొద్దు. మి ఓట్లు నాకే వేషి గెలిపించాలి" అంటూ కూర్చున్నాడు.

తెల్లటోపీ ప్రారంభం అందరికీ మార్గదర్శకత్వం అయింది కాబట్టి, "క్యూ" సిస్టం లేకుండా "ఎవరికివారే యమునా తీరే"లా లేచి మొదలుపెట్టారు.

"అసలు దేశంలో పెబుత్వం గొప్పదా? ష్మగులర్లు గొప్పోరా? కోరట్లు కేసులు కొట్టేస్తుంటే-కొట్టకుండా శేసనం తెచ్చిన పెబుత్వమే గొప్పదని అంటున్నాను. షెమించండి ష్మగులర్లు కూడా గొప్పోరే- పెట్టుబడిదారులు-నమస్తే-నమస్తే-నమస్తే"

"నా గోడౌన్లను పెబుత్వం లూటీ చేసింది. బంగారం దోచుకున్నారు. పది బస్తాల చిల్లర నాణాలు ఎత్తుకుపోయారు. ఇందులో పెజల చేయికూడా ఉంది. యాపారంఅంటేం హేప్టి? బ్లాకెమౌంటు-లైసెన్సులు-కత్తిలు-కుంభకోణం ఏం లేకుండా ఎట్టుంటుంది? కాబట్టి పెజలు పెభుత్వం నాయి, నాకిచ్చేసి శోషలిజం పెంచాలి."


"ఆడోళ్ళంతా బట్టలిప్పేసి ఈమెలాగే ఉండాలని నా మనవి-మీకేకాదు పెపంచానికే మనవి. శోషలిజానికి జై, కాబరే డేన్సరుకు

## గాథావళి:

# "మినీ మ్యాజిక్"

స్వర్గీయ రమణారెడ్డిగారు, మనకున్న హాస్యనటులలో అగ్రగణ్యుడే కాక మెజీషియన్ కూడా. అతని 'గారడీ' ప్రదర్శనంటే జనం పడిచస్తారు. నటునిగా హాస్యరసం ఒలికించడమేకాక నిజజీవితంలోనూ హాస్య చతురుడే.

ఒకసారి 'బొబ్బిలి'లో ప్రదర్శనలిద్దామని వచ్చారు. ఒక సినిమాహాల్లో ప్రదర్శన ఏర్పాటయింది. సుమారు రెండున్నరగంటలసేపు ప్రేక్షకులను సీట్లలోంచికదలనివ్వకుండా తన ప్రతిభతో కట్టేశారు. బాగా అలసిపోయారు. ఇంక ప్రదర్శన



చాలిద్దాం అనుకొని ఆఖరి ప్రదర్శన (item) అయిపోగానే.... "హియరీజ్ ఎన్ ఇంపార్టెంట్ అనౌన్స్‌మెంట్ ప్లీజ్- ప్రదర్శన ముగిసినది" అని చెప్పారు, హాలంతా ఒకటే గోల, మరికొన్ని ప్రదర్శనలు ఇవ్వాలని. కుర్చీలు విరుగుతున్న చప్పుళ్ళు ఏమూలనుంచో చెవిలో పడ్డట్టయి, గుటకమింగి, రెండు చేతులను పైకెత్తి ఊపుతూ- "ఊరోకొండర్రా" అన్నట్టు సైగ చేశారు. అసంఖ్యాకులయిన ప్రేక్షకుల కోర్కె ప్రకారం ఒకే ఒక్క మినీ మ్యాజిక్ చేస్తానని అన్నారు. "ఒప్పు....కొన్నా"మని ఒక గొంతు పలికింది వెనుక సీట్లలోంచి. రెడ్డిగారు మైకు ముందుకొచ్చి జేబులోంచి తెల్ల రుమాలు తీసి పైకెత్తి వూపుతూ "రుమాళ్ళున్నవాళ్ళందరూ యిలా చేయండి, కొంతసేపటికి రంగు మారిపోతుంది" అన్నారు. అందరూ అలాగే చేయసాగారు. అతనలా రుమాలు వూపుతూనే ఒకొ్కక్క అడుగే వెనక్కి వేస్తూ మైక్‌లో- "టా టా.... ఛీరియో.... బై బై!" అంటూ ప్రదర్శన అయిపోయిందన్న భావం కలిగించి "తెర వెనక్కి" వెళ్ళిపోయి ధన్యుడయారు శ్రీ రమణారెడ్డి.

—పంతుల "సౌమిత్రి"

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ స్థాన ఏవ హి యుజ్యంతే। భృత్యాశ్చాభరణానిచ।
నహి చూడామణిః పాదే। నూపురోనచ మూర్ధని॥

భృత్యులు, ఆభరణాలు అవి ఉండవలసిన చోట వుంచేనే రాణింపు. చూడామణి పాదములను, నూపురాలు తలమీద శోభించవు కదా!

కంఠస్థం చేయాలి

జై-నీకు జై - నాకు జై" "అంతామాయ జగత్తు మిధ్య. ఈ తాగుడు మిధ్య. తాగే వాడు మిధ్య. అసలు తాగేదెవరు? తాగించే దెవరు? అంతా మిధ్య అందుకే అంతా తాగాలిరా నరుడా! అంతా తాగాలిరా! తాగుడికి లైసెన్సు విస్తూన్న ప్రభుత్వం మూడు కాయలు ఆరు పూలు పొర్రపాటు మూడు కాయలు ఆరు పూవులు. మళ్ళీ పొర్రపాటూ చెప్పలేక పోతున్నాను షేమించాలిసార్!"

పెరిగిన 'డి.ఏ.'లో షగం కమ్‌పల్‌సరీ డిపాజిట్టు చేయమనటం అన్నాయం, అక్కరమం మాట్టాడితే ప్రేదమిక అక్కులకే భంగం. ప్రెభుత్వం ధరలు తగ్గించాలి. దీని టిక్కెట్టురేట్లు దేనివి? ఈ నైటు క్లబ్బువి, బాటిల్సువి, దేన్సు పోగ్రాముని తగ్గిస్తే షాలు. మా అందరికి సంతోషం".

"మణం పరువుగల వాళ్ళం. మణం పెతిష్ఠ కలవాళ్ళం. మణం షేవలు చెయ్యాలి ఈ దేషానికి షేవ చెయ్యాలి. బారట్ మాటాకి షేవ చెయ్యాలి. తలా ఒకచేయి వేయండి ప్రెదర్సు పైకెత్తుదాం. పెపంచకంలో మనకి కీరితిఉంది. గౌరవం వుంది. చాలా వుంది. లేంది ఏముంది? ఏంలేదు. ఒకటి - రెండు - మూడు - వంద ఏ మాతరం?"

"మీరందరు కలిసి నాకో అవకాశం యిప్పించాలి. పెళ్ళాం పిల్లలు లేని ప్రెమ్మచారిని సర్స్."

"ఉద్యోగాల్లేని చదువు లెందుకు? - లొద్దు, అందరికి ఏదో వ్యేపకం ఉండాలి. పేకాటకి, గేంబ్లింగ్‌కి - తాగుడికి లాగే లెసెన్సు లిచ్చేయాలి. ప్రెభుత్వాదాయాన్ని పెంచటానికి అంతా కలిసి కృషిచేయాలి. బాగ్యలక్ష్మికి జై. అనండి అనండి. జై హింద్."

మాట్లాడాలని అందరికీ అనిపించింది. ఒక్కసారిగా లేచి నిలుచున్నారు. కాని వారి ఉత్సాహాన్ని నీరుగార్చి వేస్తూ వీధిలో నుంచి ఎవడో దిక్కులు వెతుక్కుంటూ లోపలికి వచ్చేశాడు.

వచ్చినవాడు "స్ట్రిప్‌టీజ్" బాపతు మనిషిలా ఉన్నాడు. పైన గుడ్డలులేవు. మొఖం డోకుకు పోయింది. నూనె ఎరగని జుట్టు అల్లరి చిల్లరగా గంతులు వేస్తోంది. గడ్డం గీకుడు పడక సగం మొఖాన్ని తినివేసింది. రొమ్ములో ఎముకలు లెక్కపెట్టి మనిషికి ఉండేవి యిన్ని అని చెప్పచ్చు. చేతిలో బొచ్చె, భుజాన్ని పట్టుకొని తాడుతో వ్రేలాడుతోన్న సత్తుగ్లాసు, అందరినీచూసి చిప్ప చాపి "బాబూ! ధర్మం" అన్నాడు.

దేశం నరంమీది పుండు: సోషలిజం పాలిటి చీడపురుగు, పుడమితల్లి ముద్దుబిడ్డ, దరిద్ర దామోదర చక్రవర్తిని చూసి అందరికీ మతులు పోయాయి.

మొలకి గోచీతప్ప శరీరంమీద బట్టలు లేని ఆ నగ్నత్వాన్ని చూడలేక సిగ్గుపడుతూ కాబరే నర్తకి దోసిల్లో మొఖాన్ని దాచుకుంది. బేండు మాష్టరు డాన్సు క్షణంలో నిలిచిపోయి ఎట్లా ఉన్నవాడు అట్లాగే శిలలా ఉండిపోయాడు. అతడి అనుచరులు నోళ్ళు తెరిచి పాడటం మానుకున్నారు. సమయం సందర్భం లేకుండా లోపలికి విచ్చేసిన అనాగరికతను చూసి నాగరికులంతా తమని తాము గిచ్చుకొని మంపెత్తి కలకాదు యిలయేనంటూ కళ్ళు నులుముకున్నారు.

సభ్య సమాజం లోనికి అడుగు పెట్టిన అడవి మనిషిని కాలు నుంచి కండ్లదాకా పరిశీలించిన అందరికీ డోకు వచ్చింది. ఛీ-థూ-యాక్ అంటూ వింత వింత శబ్దాలతో తిక్కరేగి తలా ఒక మాట వదిలేశారు.

"ఎవడ్రా నువ్వు-పో-బయటికి పో!"

"ఒర్రే ణువ్వు ఎక్కణ్ణుంచిరా వొచ్చేది? అమెరికానుంచా? ఆఫ్రికానుంచా?"

"తన్నండి."

"నరకండి."

"పండబెట్టి పగలగొయ్యండి"

"డాటీ గూస్—అబ్బ కంపు—మనిషి వోసన"

"లెపర్"

"ఎలర్జీ — గుడ్డలిప్పేసి — నీగ్రో— సిగ్గెయ్యడంలా?"

"మణం గూడా బట్టలిప్పేస్తే యిట్టాగే ఉంటామా!"

అన్నిటికీ వాడు ఒక్కటే జవాబు— "అన్నం తిని అయిదు రోజులయింది. చచ్చిపోతున్నాను ధర్మం చేయండి బాబూ!" అంటూ దీనంగా చూస్తున్నాడు. వాడి చూపులో పులిపిల్ల లేదు. బక్కచిక్కి చావటానికి సిద్ధమైన కుక్కపిల్ల వుంది.

"హేమ్టి-అన్నం లేక చచ్చిపోతున్నావ్-అణ్ణం లేకపోతే షచ్చిపోతార్రా హెక్కడైనా - దా - ఈ యిస్కీ త్రాగు."

"గరీబీ అటావో - ఇందిరా గ్రాండీ నడుగు-"

"జగజీవనరాం నడుగు లేపోతే బారట్మాటానడుగు."

"వంచ వొర్ష పెణాలికల్నయినా అడుగు."

"పోరా సాలే! - పో - ఏంటీ వీడు నాకు బామ్మర్దా! - ఒర్రే, ణాతో బామ్మర్దనిపిస్తావురా! బద్మాష్ బయటికి పో."

అందరికంటే నర్తకి ఖంగు తిన్నది. దోసిలితో మొఖం మూసుకున్నా వ్రేళ్ళ సందుల్లో నుంచి వాడిని చూస్తూనే వుంది. ఒంటిమీద జానెడు గుడ్డ ముక్కయినా లేని ఆమె శరీరం సిగ్గుతో మూడు వక్కలై ముడుచుకుపోతూనే వుంది. లోకంలో ఇంత దరిద్రం కూడా వుంటుందా అని మొట్టమొదటి సారిగా చూసి అంతా ఆశ్చర్యపోతున్నారు.

కేవలం యితర్లని తన్నటం తప్ప మరో వ్యాపకంలేని క్లబ్బు గూండాలు. కండలు తిరిగిన జబ్బల మీదికి చొక్కా చేతులను మడుస్తూ బిచ్చగాడిని గెంటడానికి వచ్చారు. జనం బిచ్చగాడి చుట్టూమూగి జుట్టులాగి, వ్రేలితో పొడిచి వింత చూస్తున్నారు. ఒకరిద్దరు కాబరే నర్తకి ఒణుకునుచూసి జాలి పడ్డారు.

అప్పటి వరకు ఈ గొడవలో తల

దూర్చకుండా సీసాని ఖాళీచేసే కార్యక్రమంలో మునిగిపోయిన సాయిబాబా బల్ల మీద చరిచి "ఖామూష్" అంటూ పొలికేక పెట్టాడు. సాయిబాబా అతడి పేరు కాదు. బాబాలకీ అతడికీ ఉన్న అనుబంధాన్ని బట్టి జనం యిచ్చిన బిరుద నామం.

అంతా నోళ్ళు మూసుకొని అతడివైపు చూశారు.

సాయిబాబా మెడలో కెమేరా వ్రేళ్ళాడుతూ ఉంది. కుర్చీలోనుంచి లేచి ఆర్యులారా! ఆవకాయి బొక్కాళ్ళారా! నిమిషం పక్కకి టప్పుకోవాలి! అన్నాడు అందరూ ఎందుకు?" అన్నారు పక్కకి జరుగుతూ.

సాయిబాబా తూలుతూ వాళ్ళ మధ్యకు వచ్చి క్షణం సేపు బిచ్చగాడిని, కాబరే నర్తకిని పరిశీలించి చూసి "మీరు మణిస్తే వీళ్ళిద్దరి ఫొటో తీస్తాను. షక్కాని ఫోజులో బ్లూ ఫిలిం వచ్చుద్ది" అన్నాడు. అంతా చంకలు ఎగరేశారు.

"వచ్చి వచ్చి పిచ్చివాళ్ళ మధ్య పడ్డానేమిట్రా" అంటూ బిచ్చగాడు అయోమయంలో పడ్డాడు. వీలు దొరికితే ఉడాయిద్దామనే ధ్యాసలో పడిపొయ్యాడు. అందరూ చుట్టూ మూగివుండటంతో అతడికా అవకాశం దొరకలేదు.

కెమేరా బాబా జేబులోనుంచి పది రూపాయల నోటు తీసి బలవంతంగా బిచ్చగాడి చేతిలో కుక్కి" ఒశేయ్ ఆ గోచీ తీసెయ్ విన్ను - డాన్ని కళిపి ఫొటో టీస్తాను" అన్నాడు. బిచ్చగాడికి తల కొట్టేసినంత పనయింది. వాడు గోచీ తీయటానికి ఒప్పుకోలేదు. అందరూ తలా ఒక మాట అన్నారు.

"ఎందుకు టీయవ్? ఆకలి అణ్ణావుగా! పది కాకపోతే మరో అయిదు టీసుకో!"

"అయిదా పదకొండా! లాగండ్రా-" వాడి గోచీ లాగండ్రా"

అవును. వాడు తీసేదేంటి? మణమే లాగేద్దాం!"

అంతా కలసి గోచీ బిచ్చగాడిలాగటానికి మీద పడ్డారు! బిచ్చగాడు వాళ్ళకా అవకాశం కలుగనీయకుండా గోచీని గట్టిగా పట్టుకొని పెనగులాడసాగాడు. చివరికి విసిగిపోయి అంతా తలా ఒక తన్ను తన్నారు. ఒకడు పిడికిలితో గట్టిగా డొక్కలో పొడిచాడు. "అమ్మో" అంటూ నెత్తురు కక్కున్నాడు బిచ్చగాడు.

ఈ లోపుగా సాయిబాబా నర్తకి దగ్గరకి పోయి దాని జబ్బను గట్టిగా పట్టుకొని "ఇండియన్ రబ్బరులా ఉన్న బొమ్మా! రావే! మీ ఇద్దరినీ కళిపి ఫొటో టీస్తాను." అన్నాడు నర్తకి గుండె గుభేలుమంది. దాని మర్యాద మంటగలిసే ప్రమాదం ఏర్పడింది. సాయి బా.. చేతిలోనుంచి చేతిని విడిపించుకోవడానికి పెనగులాడుతూ "వాడితోనా? ఛీ-యాక్కిరే!" అంటూ వాంతి చేసుకుంది.



"ఈనాటి బంధం ఏనాటిదో"లో కృష్ణ, జయప్రద

బిచ్చగాడు విశ్వప్రయత్నంచేసి వీధిలోకి పరుగెత్తబోయి కాళ్ళు వణికి మెట్టు మీద బోరగిల పడ్డాడు. రాయి తగిలి మొఖం పగిలింది. చిట్లిన నుదుటినుంచి రక్తం ధారాపాతంగా కారినున్నగా మెరుస్తోన్న నేల మీద నెత్తురు కళ్ళాపి చల్లినట్లయింది. వాడు ఎందుకు అంత మంకుపట్టు పడుతున్నాడో ఎవరికీ అర్ధమై చావలేదు.

సాయిబాబాకు నీరసం కమ్మేసింది. తనలోతానే గొణుక్కుంటూ" పేద్ద పతివ్రెతలా ముండ! ఫోజు కొడుతోంది. దీంట్లో ఏ ముందని వీడుకూడా ఒప్పుగోవడంలేదు. షక్కాని బ్లూ ఫిలిం తీసే వాడిని నాన్‌సెన్సు" అన్నాడు.

నెత్తురు ఓడుతోన్న బిచ్చగాడి పెదిమలు అస్పష్టంగా "ఆకలి - ఆకలి" అంటూ గొణుగు కుంటున్నాయి. వాడి చేతిలోని పది రూపాయల నోటు ఫ్యాను గాలికి గిజగిజలాడుతోంది. విషయం అప్పటికి అర్ధమయింది కావును అంతా కొయ్యబొమ్మల్లా నిలుచున్నారు. కొంత మందికి క్రైపుదిగిపోయింది.

"అబ్బ! నెత్తురు! వీడి ఒంట్లో కూడా నెత్తురు ఉంది.

"అవును - వీడి సిగతరగా! లీటర్ల కొద్ది నెత్తురు. మొన్న నాకు దెబ్బ తగిల్తే నెత్తురు కారలా - విస్కి కారింది.

"వీడి ఆకలి కూలబడ! - చచ్చేటప్పుడు కూడా ఆకలేనా? నారాయణ - నారాయణ అనుకోకూడదూ! మోక్ష మొచ్చుద్ది.

"గోచీ విప్పి అందరి కోరికా తీరిస్తే యింత వరకు రాకపోనుగా - మాలావు గోచీ. కాబరే డాన్సరు కంటే గొప్పోడా?"

"సుబ్బరమైన నేలని పాడుచేశాడు. ఎన్ని బిందెల నీళ్ళుపోసి కడిగినా మరకలు చెరిగిపోవు—వీడి! నెత్తుర్ని తొక్కుతూ నడవాలి కాబోలు దేవుడా!

"నాపది—నాపది—నా పదిరూపాయల నోటు వాడి దగ్గరే ఉంది"

గూండాలు అందరినీ నెట్టుకుంటూ వచ్చి "అయిపోయినట్లే లెక్క-" అంటూ తేల్చేసి బిచ్చగాడిని వీధిలోకి ఎత్తుకుపోయారు. నలుగురు సర్వర్లు బకెట్లు, బ్రష్‌లు తీసుకొని వచ్చి నెత్తురు కడిగే ప్రయత్నంలో పడ్డారు. ఎవరికి వారు భుజాలు తడుముకుంటూ "నేను కాదంటే నేను కాదని" వీపులు చరుచుకుంటున్నారు.

ఆకలితో అలసి సొలసినా, పరువును పాపిష్టి డబ్బు కోసం వేలం వేయలేని బిచ్చగాడే అందరి కండ్లముందు కనబడసాగాడు.

"బిచ్చగాడు చచ్చాడాలేదా?" అంటూ మీమాంసలో పడిపోయారు కొందరు.

కాబరే నర్తకి ఏమనుకుందో ఏమో డాన్సు మానేసి లోపలికి పారిపోయింది.

ఇంతలో "పోలీసులు పోలీసులు" అంటూ ఎవరో లోపలికి వచ్చారు. క్లబ్బు నిర్వాహకులకు అది పరువు ప్రతిష్టల సమస్యగా తయారయింది. అనవరంగా పెద్ద మనుష్యులను దీనిలో ఇరికించి క్లబ్బుకున్న పేరు ప్రఖ్యాతులు పాడుచేసుకోవటం వారికి ఇష్టం లేకపోయింది. రికార్డు ప్లేయర్‌లోని రికార్డును మార్చి వేసి సౌండు పెంచారు.

పెద్దమనుషులంతా తలా ఒక దిక్కుకు జారుకున్నారు. ★